## మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తా

- మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆది శ్రీనివాస్ సూర్య, వేములవాడ



(వివరాలు 2లో)

కరీంనగర్
సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 08 జనవరి 2024 8 పేజీలు

# సన్న బియ్యం మరింత ప్రియం





- క్వింటాల్ ధర రూ.6 వేలపైనే
- తగ్గినసాగు విస్తీర్ణం, దిగుబడులు
- దొడ్డురకం సాగువైపే రైతుల మొగ్గు
- ఏటా సన్నాలసాగు తగ్గడంతో బియ్యం మరింత ప్రియం
- హెూల్ సేల్ మార్కెట్లో ఇష్టారాజ్యంగా అమ్మకాలు

**సూర్య, కోనరావుపేట**

సన్న బియ్యం ధరలు మండిపోతున్నాయి. సన్నరకం వరి సాగు విస్తీర్ణం, దిగుబడులు తగ్గుతుండడంతో సన్నాలు మరింత ప్రియమవుతున్నాయి. మరోపక్క తుఫాన్ల ప్రభావంతో కూడా ఏపీ, తెలంగాణలో వరి పంటలకు నష్టమే ర్పడింది. అకాల వర్షాల వల్ల కూడా సన్న ధాన్యం మరాడిస్తే నూక శాతం అధికంగా వస్తుంది. మరో పక్క చీడ పీడలా శించి దిగుబడులు తగ్గాయి. మూడు నాలుగు కారణాల వల్ల మార్కెట్లో సన్న బియ్యం అందు బాటులో లేకపోవడంతో ధరలు అమాంతం పెరుగుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు బియ్యం ధరల పెరుగుదల వల్ల దొడ్డు బియ్యం వాడే పరిస్థితి ఏర్పడుతోంది. సన్న రకం ధాన్యం కొరత పేరిట మిల్లర్లు, వ్యాపారులు సైతం బియ్యం స్టాక్ నిల్వ ల్లేవనే నెపంతో ధరలను పెంచుతున్నారు. దీంతో హెూల్ సేల్ మార్కెట్లో సన్న బియ్యం ధరలు పెరుగుతూపోతున్నాయి.

**- దొడ్డురకం వరి సాగు పెరుగుదల**

రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు పెరిగిన ప్రభావం రాజన్న సిరిసిల్ల జిల్లాలోనూ పడింది. జిల్లాల్లో వరి సాగు గణనీయంగా పెరిగినప్పటికీ సన్న రకం బియ్యానికి మాత్రం కొరత తప్పట్లేదు. జిల్లాలో సన్న రకం బియ్యం ధరలు మండి పడుతున్నాయి. ధాన్యాగారంగా పేరుగాంచిన (మిగతా 2లో)

## గిరాకీలు లేక వ్యాపారులు విలవిల

### - పాత మార్కెట్ వ్యాపారుల వెత

**సూర్య, హుజురాబాద్**

ఒకప్పుడు వెలుగు వెలిగిన పాత కూరగాయల మార్కెట్ ప్రాంతం లోని వ్యాపార సంస్థలకు గిరాకీలు లేక వ్యాపారస్తులు ఆర్థిక ఇబ్బందులతో విలవిలలాడుతున్నారు. హుజురాబాద్ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంతం గతంలో కూరగాయలు, మటన్, చికెన్, ఇతర వస్తువుల కోసం వచ్చే ప్రజలతో ఎప్పుడు కిటకిటలాడేవి. ఈ ప్రాంతం పట్టణం నడిబొడ్డున ఉండడంతో ప్రజలకు సౌకర్యంగా ఉండేది. పాత కూరగాయల మార్కెట్ స్థానంలో 1.26 కోట్ల రూపాయలతో నూతన మార్కెట్ ను నిర్మించినప్పటికీ కూరగాయల మార్కెట్ మున్సిపల్ కార్యాలయ సమీపానికి వెళ్లడంతో ఈ ప్రాంతం అంతా బోసిపోయింది. వారం వారం జరిగే సంత కూడా మున్సిపల్ ఆఫీసు వద్ద నడుస్తుండడంతో ఈ ప్రాంతంలోని



వ్యాపార సంస్థలకు గిరాకీ లేకుండా పోయింది. తెల్లవారుజామున కొంతసేపు హెూల్ సేల్ కూరగాయల వ్యాపారులు ఉంటారు. తర్వాత ఆ ప్రాంతం అంతా నిర్మానుష్యంగా ఉంటుంది. క్రమక్రమంగా పాత మార్కెట్ ఏరియాలోని వ్యాపార సంస్థలకు గిరాకీలు లేకపోవడంతో చాలామంది (మిగతా 2లో)

## తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయండి

### - ప్రజా పాలన బాధ్యులకు

### - జిల్లా కలెక్టర్ షేక్ యాసిన్ భాషా ఆదేశం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ వారం లోగా ఎలాంటి తప్పులకు తావు లేకుండా డాటా ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ లోని డిస్ట్రిక్ట్ మానిటరింగ్ సెల్, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన డేటా ఎంట్రీ పనితీరును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ దరఖాస్తు డేటా ఎంట్రీ సూక్ష్మంగా తప్పులు లేకుండా అప్ లోడ్ చేయాలని అన్నారు. జిల్లాలోని 383 గ్రామ పంచాయతీలు, ఐదు మునిసిపల్ 134 వార్డులలో మొత్తం 3,24,532 అభయ హస్తం దరఖాస్తులు రావడం జరిగాయని, వాటన్నిటినీ ప్రభుత్వ ఆదేశాల మేరకు డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. డేటా ఎంట్రీ కోసం 542 కంప్యూటర్ లు, ల్యాప్ టాప్ లను సమకూర్చడం జరిగిందని, రెండు షిఫ్ట్ ల వారీగా డేటా ఎంట్రీ కి ఆపరేటర్స్ లను నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ (మిగతా 2లో)

# సన్నబియ్యం మరింత ప్రియం

*(మొదటి పేజీ తరువాయి)*

జిల్లాలో సైతం సన్న బియ్యానికి కొరత ఏర్పడింది. ఇటీవల కాలంలో సాగునీటి వనరులు పెరిగాయి. కాళేశ్వరం ఇతర సాగునీటి ప్రాజెక్టులు, చెక్ డ్యాంల నిర్మాణం వల్ల సాగునీటి లభ్యత పెరిగింది. పైగా వర్షాలు సంవృద్ధిగా కురుస్తుండడంతో వరి సాగుకు 1.70 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. యాసంగి సీజన్లోనూ అటు ఇటుగా అంతే సాగయ్యే అవకాశముంది. అయితే వరి సాగు గణనీయంగా పెరిగినప్పటికీ సన్న రకం సాగు మాత్రం తగ్గిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలు పెట్టి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. ధాన్యం తేమ లేకుంటే చాలు ఎలా ఉన్నా మద్దతు ధర వస్తుంది. అలాగే స్థానికంగా మిల్లుల సంఖ్య కూడా పెరగడంతో నేరుగా మిల్లుల్లోనూ అమ్ముకునేందుకు వీలుంది. దీంతో రైతులు వరి సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే వరి సాగులో ముఖ్యంగా దొడ్డు రకమే 90 శాతానికి పైగా సాగు చేస్తున్నారు. 1010, 1001, 118, 24423 వంటి దొడ్డు రకాలను రైతులు సాగు చేస్తున్నారు. పంట సాగులో ఖర్చులు తక్కువగా అవుతాయి. చీడలు, పీడలు ఆశించవు. పైగా దిగుబడులు సైతం ఎకరాలకు 35 బస్తాల వరకు వస్తున్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగానూ దొడ్డు రకం వరి సాగునే ఎక్కువ అవుతుంది. దీంతో ఆ దొడ్డు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మిల్లుల్లో మరాడించి కేంద్రానికి సీఎంఆర్ కింద బియ్యాన్ని ఇస్తుంది. లాభసాటిగానే కాకుండా సాగు తేలికపాటిగా ఉండడడం, నష్టాల్లేకపోవడంతో దొడ్డు రకం వరి సాగు వైపే రైతులు మొగ్గుతుండడంతో సన్న రకాలసాగు తగ్గుతూ వస్తుంది.

**తగ్గిన సన్నరకం వరి సాగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా, సన్నరకాలైన ఆర్ఎన్ఆర్, సోనామసూరి, బీపీటీ, జై శ్రీరామ్, జెజీఎల్ వంటి సన్న రకాల వరి సాగు నామమాత్రంగానే ఉంది. సన్న రకాల వరి సాగుచేయాలంటే పెట్టుబడులు అధికమవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. సన్న రకం ధాన్యం పంట కాలం ఆరు నెలలు పైగానే పడుతుంది. దీంతో రెండో పంట యాసంగి పంటకు ఆలస్యమవుతుంది. అదే విధంగా సన్న రకాల వరి పైర్లకు అధికంగా చీడలు, పీడలు ఆశిస్తాయి. పైర్లకు రోగాలు రావడంతో రెండు మూడుసార్లు మందుల్ని పిచికారి చేయాలి. దీంతో దొడ్డు రకం వరిసాగుకు లేని ఖర్చులు సన్న రకాలకు అవుతాయంటున్నారు. అలాగే సన్న రకం వరి సాగు చేస్తే ఎకరాలకు 32 నుంచి పండించేది. అందులో తమ కుటుంబ అవసరాలకు పోగా మిగిలినవి అమ్ముకునేది. ఇప్పుడు రైతులు సైతం తమ అవసరాల కోసం కూడా సన్న రకాలు పండించని పరిస్థితి నెలకొంది. 35 బస్తాల దిగుబడులు రావాల్సింది పోయి కేవలం 25 బస్తాల వరకే దిగుబడులు వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. సన్న రకం ధాన్యాన్ని ఆరబోసి మిల్లుల్లో మర ఆడిస్తే నూక శాతం అధికంగా ఉంటుందని మిల్లర్లు అభిప్రాయ పడుతున్నారు. సన్న రకం పైర్లు కోత దశలోఆకాల వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం తడిసిపోవడం, రంగు మారడం వల్ల కూడా రైతులు నష్టపోతున్నారు. ఇలాంటి కారణాల చేత రైతులు సన్న వరి సాగుచేయట్లేదని అధికారులు చెబుతున్నారు. గతంలో నాలుగు ఎకరాల్లో వరి సాగు చేసే రైతులు సగం వరకు సన్న రకం పండించేది. అందులో తమ కుటుంబ అవసరాలకు పోగా మిగిలినవి అమ్ముకునేది ఇప్పుడు రైతులు సైతం తమ అవసరాల కోసం కూడా సన్న రకాలను పండించని పరిస్థితి నెలకొంది

**దిగుమతి తగ్గిన సన్న బియ్యం**

సన్న రకాలైన ఆర్ఎన్ఆర్, బీపీటీ, సోనా మసూరి, జై శ్రీరామ్, జెజీఎల్ వంటి బియ్యం ఇతర ప్రాంతాల నుంచి రావాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా, కర్నూల్, తెలంగాణలోని మిర్యాలగూడ, కోదాడ ప్రాంతాల్లో రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని మిల్లర్లు మరాడించి మార్కెట్లో అమ్ముతారు. అక్కడి నుంచే జిల్లాలోని బియ్యం దుకాణాలకు సన్న బియ్యం దిగుమతి వచ్చేది. తుఫాన్ ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అనేక ప్రాంతాల్లోనూ సన్న రకం వరి పైర్లు దెబ్బతిన్నాయి. దీంతో అక్కడి నుంచి ప్రస్తుత సీజన్లో సన్న రకం బియ్యం ఆశించడం మేర రావడంలేదని జిల్లాలోని వ్యాపారులు చెబుతున్నారు. బియ్యం కొరత ఉండడంతో మార్కెట్లో వ్యాపారులు ధరల్ని ఇష్టమొచ్చినట్టు పెంచి విక్రయిస్తున్నారు. బయటి నుంచి బియ్యం రావట్లేదనే నెపంతో స్థానికంగా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మర ఆడించిన మిల్లర్లు బియ్యం కొరతగా చూపి ధరలు పెంచి అమ్ముతున్నారు.

**- భగ్గుమంటున్న సన్న బియ్యం ధరలు**

సన్న బియ్యం ధరలు మండిపడుతున్నాయి. జిల్లాలో మార్కెట్లో సన్నబియ్యం ధరలు రోజు రోజుకూ పెగుతుండడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. జైశ్రీరాం స్టీమ్ రైస్ ధరలైతే ఆకాశానంటాయి. క్వింటాల్ ధర రూ. 6,800 ఉండగా హెూల్ సేల్ మార్కెట్లో రూ. 7,300 నుంచి రూ. 7,500 వరకు విక్రయిస్తున్నారు. ఇదే రకంలో పాత బియ్యం క్వింటాల్ ధర రూ. 6,900 ఉండగా హెూల్ సేల్ మార్కెట్లో రూ. 7,800 వరకు పలుకుతుంది. కొత్త హెచ్ఎంటి బియ్యం ధర రూ. 6500 ఉంది. హెూల్ సేల్ మార్కెట్లో రూ. 6,800 నుంచి 7 వేల వరకుపలుకుతున్నాయి. బీపీటీ బియ్యం సైతం రూ. 5500 నుంచి రూ. 6,200 వరకు అమ్ముతున్నారు. బీపీటీ కొత్త బియ్యం కూడా రూ. 5,600 వరకు ధరలు పలుకుతున్నాయి.

**తల్లడిల్లుతున్న సామాన్యులు**

సన్న బియ్యం ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు తల్లడిళ్లుతున్నారు. నెలవారీగా బియ్యం కొనుగోలు చేసే కుటుంబాలు పెరిగిన ధరల వల్ల సన్న బియ్యం కాకుండా దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతోనే పూట నెట్టుకురావాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు కూలీలు పేర్కొంటున్నారు. కుటుంబం లో తల్లిదండ్రులు ఏదో ఒక రకం బియ్యం వండుకున్నా సరిపోతుంది కానీ..? పిల్లలు దొడ్డు రకం బియ్యం.. బువ్వ తినలేకపోతున్నారని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ రకం సన్న బియ్యం 25 కిలోల బియ్యం బస్తా ధర రూ. 1600కు పైనే అమ్ముతున్నారు. అంటే క్వింటాల్ కు రూ. 6400 అవుతుందని అతను పేర్కొన్నాడు. దొడ్డు మార్కెట్లో బ్రాండెడ్ బియ్యంగా ప్యాకింగ్ చేసి అధిక బియ్యాన్నే సన్న బియ్యంగా మార్చి పలువురు మిల్లర్లు మార్కెట్లో బ్రాండెడ్ బియ్యం గా ప్యాకింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారంటున్నారు. అధిక ధర పెట్టి కొనుగోలు చేసిన బియ్యం తీసుకెళ్లి వండుకుంటే అన్నంముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సన్నబియ్యం ధరల్ని అరికట్టి సామాన్యులకు అందుబాటులోఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. సన్న బియ్యంకొరత పేరుతో గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేసే సన్న బియ్యాన్ని కూడా పంపిణీ చేయట్లేదంటున్నారు. దీనిపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- ధరలు తగ్గించాలి**

సన్న బియ్యానికి ప్రజలు అలవాటు పడిపోయారు కానీ బియ్యం ధరలు చూస్తే అధికంగా ఉన్నాయి వీటిని తగ్గించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి లేదంటే సామాన్యుడు సన్న బియ్యం కొనుగోలు చేయలేరు దీనిపై ప్రజా ప్రతినిధులు కూడా దృష్టి సారించాలి.

# రామగిరి మండలం లో 14,485 దరఖాస్తులు

**- వేగవంతంగా ఆన్లైన్ పనులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో ప్రజాపాలన కార్యక్రమంలో మొత్తం 14485 దరఖాస్తులు రావడం జరిగిందని ఎంపీడీఓ ఇనుముల రమేష్, తహసీల్దార్ బొర్కార్ రాంచందర్ రావు, ఎంపీఓ కాటం భాస్కర్, ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు. ఆదివారంపేట గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 494, ఇతర దరఖాస్తులు 129, బేగంపేట్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 1258, ఇతర దరఖాస్తులు 302, బుధవారంపేట గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 464, ఇతర దరఖాస్తులు 125, చందనాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 387, ఇతర దరఖాస్తులు 48, జల్లారం గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 525, ఇతర దరఖాస్తులు 105, కలవచర్ల గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 1728, ఇతర దరఖాస్తులు 488, లద్నాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 683, ఇతర దరఖాస్తులు 224, లొంకకేసారం గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 181, ఇతర దరఖాస్తులు 48, ముస్త్యాల గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 465, ఇతర దరఖాస్తులు 57, నాగేపల్లి గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 727, ఇతర దరఖాస్తులు 183, నవాబుపేట్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 312, ఇతర దరఖాస్తులు 78, పన్నూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 776, ఇతర దరఖాస్తులు 287, పెద్దంపేట్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 548, ఇతర దరఖాస్తులు 120, రాజాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 398, ఇతర దరఖాస్తులు 123, రత్నాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 954, ఇతర దరఖాస్తులు 143, సుందిళ్ల గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 1262, ఇతర దరఖాస్తులు 65, వెంకట్రావుపల్లి గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 626, ఇతర దరఖాస్తులు 172 తో మొత్తం 14485 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎవరైనా ఆధార్ కార్డు లేక ఉన్నవారు ఉంటే ఈ నెల 17వ తేదీ రోజున రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.




# మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తా

**- మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ,**

వేములవాడ పట్టణంలో శ్రీ రాజా రాజేశ్వరి మున్నూరు కాపు నిత్య అన్నదాన ట్రస్ట్ సత్రంలో తూర్పువాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మున్నూరు కాపు సంఘ సభ్యులు ఘనస్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వాదాలు అందిస్తే ప్రభుత్వ పెద్దలు తనకు విప్ గా అవకాశం ఇచ్చారన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ అండదండలతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎన్నికల ప్రచార సమయంలో చాలామంది ఒక అబూత కల్పన సృష్టిస్తూ వేములవాడ రాజన్న గుడి చైర్మన్ చేసిన వారు ఎన్నికల్లో గెలవరని అపోహ సృష్టించారని, కానీ తన గెలుపుతో అపోహ పటాపంచలు అయిందన్నారు. తన గెలుపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గిరాకీలు లేక వ్యాపారులు విలవిల

*(మొదటి పేజీ తరువాయి)*

వ్యాపారులు నష్టాలతో నెట్టుకొస్తున్నారు. కొంత మంది దుకాణదారులకు షాపుల కిరాయి గుండా వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత మార్కెట్ స్థలంలో తిరిగి కూరగాయల మార్కెట్ నడుపుతారని నాయకులు, అధికారులు మాట ఇవ్వడంతో త్వరలోనైనా రాకపోతుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన పాత కూరగాయల మార్కెట్ వృధాగా ఉండడం, అక్కడే ఉన్న మటన్ మార్కెట్ లో మాంసం అమ్మే వ్యాపారులు కూడా గిరాకీ లేకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. పలువురు మటన్ వ్యాపారస్తులు కూడా ఇతర ప్రాంతాల్లో దుకాణాలు తెరుస్తున్నారు. గతంలో వెలుగు వెలిగిన ఈ ప్రాంతం ప్రజల రాకపోకలు తక్కువ కావడంతో వ్యాపార సంస్థలన్నీ గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తమ వ్యాపార సంస్థలు మనుగడ సాధించాలంటే మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ పాత మార్కెట్ స్థలంలోనే కూరగాయల మార్కెట్ ను నిర్వహించేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని వారు కోరుతున్నారు. మున్సిపల్ ప్రాంతంలో రోడ్లపై కూరగాయల వ్యాపారాలను నిర్వహించే బదులు కోట్లాది రూపాయలతో నిర్మించిన పాత మార్కెట్ లో నిర్వహించేలా అధికారులు ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహిస్తే ఎంతో మందికి ఉపాధి దొరుకుతుందని తమ ఆవేదనను వారు అర్థం చేసుకోవాలని కోరుతున్నారు.

**గిరాకీలు లేక అవస్థలు......**

**- సమ్మయ్య**



పాత కూరగాయల మార్కెట్ లో కూరగాయల వ్యాపారం జరగకపోవడంతో ఈ ప్రాంతంలో ఉన్న కిరణాలు, ఇతర దుకాణాలకు గిరాకీ ఉండడం లేదని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని కిరాణా వ్యాపారి సమ్మయ్య అన్నారు.

# తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయండి

*(మొదటి పేజీ తరువాయి)*

నరసింహ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, మునిసిపల్ ప్రత్యేక అధికారి నరేష్, మునిసిపల్ కమీషనర్ అనీల్ బాబు, జగిత్యాల పట్టణ తహశీల్దార్ వర్ధానం, డివిజనల్ పంచాయతీ అధికారులు కనకదుర్గ, శంకర్, జగిత్యాల గ్రామీణ ఎంపిడిఒ రాజేశ్వరి, హౌసింగ్ డిఈ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి రైల్వే ఫ్లైఓవర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన గన్నమనేని ప్రభాకర్ రావు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. రాఘవపూర్ నుండి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తున్న గన్నమనేని ప్రభాకర్ రావును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ మేనిఫెస్టో పై తన అక్కసు వెళ్లగక్కుతున్న కేటీఆర్

- ప్రభుత్వం ఏర్పడి నెల కాకముందే ఎదురు దాడి
- సమీక్ష సమావేశాల పేరుతో కాంగ్రెస్ పై దుష్ప్రచారం
- ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న హరీష్ రావు, ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి: కొత్తకొండ శంకర్

**సూర్య - మానకొండూర్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్ అన్నారు. మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్ మాట్లాడారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు ఇప్పించలేని మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రజా పాలన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మోసపూరిత హామీలతో తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నిట్ట నిలువునా ముంచిందన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తా అని చెప్పి మోసం చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. ఆచారణకు సాధ్యం కానీ మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసింది బీఆర్ఎస్ కాదని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి ఇస్తా అని ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసింది బీఆర్ఎస్ అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎప్పుడు ఇస్తారో తెలియక ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో తెలియక అయో మయంలో పడి, విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు సరైన జవాబు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాకముందే బీఆర్ఎస్ నాయకులు ఎదురు దాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోపై 420 అని కేటీఆర్ తన అక్కస్సు వెళ్లగక్కుతు న్నాడన్నారు. సమీక్ష సమావేశాల పేరుతో హరీష్ రావు, కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారని. మళ్లీ ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పేందుకు కేసీఆర్ జిల్లాల పర్యటన పేరుతో సిద్ధమవుతున్నారన్నారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కు పదేళ్ల తర్వాత జనం, కార్యకర్తలు గుర్తుకొచ్చినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా గ్యారెంటీ లతో పాటు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చి పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ప్రతి ఒక్కరు జవాబుదారీగా ఉంటూ పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని చెప్పారు.

## పల్లెలన్నీ రామనామంతో మారుమోగాలి

**- మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



రామనామం తో పల్లెలన్నీ మారుమోగాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు ఆరెపల్లి మోహన్ భక్తులకు పిలుపునిచ్చారు.అయోధ్య నుండి వచ్చినటువంటి అక్షింతలను గడప-గడప కు వితరణ చేసే సందర్భంగా ఆదివారం తిమ్మాపూర్ లో నిర్వహించిన కార్యక్రమంలో మోహన్ పాల్గొన్నారు. గ్రామంలోని భక్తులందరూ రామాలయం కు చేరుకొని ఇంటింటికి అందేలా అక్షింతలను ప్యాకింగ్ చేసారు.అనంతరం కార్యక్రమ నిర్వాహకులు,భక్తులతో కలిసి మోహన్ మాట్లాడారు.అయోధ్య లో నిర్మించే రాంమందిర్ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచేశారు. హిందువుల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుంద్ర నీల రాజయ్య, ఎంపీటిసి మమత, ఉప సర్పంచ్ కేతిరెడ్డి తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసి ఎడ్ల జోగిరెడ్డి,మహిళా సంఘాల వివోలు, వివిధ కుల సంఘాల భాద్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవ శోభయాత్ర

**సూర్య, చొప్పదండి**

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి గణపతి అయ్యప్ప సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలతో పాటు శ్రీదేవి, భూదేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి శోభాయాత్ర నిర్వహించారు. ఆదివారం ఉదయం గణపతి హెూమం , మూల విరాట్ కు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెంకటేశ్వర మణికంఠ ఆలయం వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి వెంకటేశ్వర శర్మ సమక్షంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించబడునని భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ ,వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి ,మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి ,అర్చకులు చరణ్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్ ,కమిటీ సభ్యులు బొడిగె వెంకన్న, సింహాచలం హరికృష్ణ, వెల్మ విజయెందర్ రెడ్డి,మునిగాల సుధాకర్ గౌడ్, నలుమాచు రామకృష్ణ, ఉసికె రాజశేఖర్ రెడ్డి ,దండే సత్యానందం, పోరండ్ల భాస్కర్, పోతురాజు, మేడి మల్లేశం మామిడాల నిరంజన్ ఏన్నం మునిందర్,



పిట్టల సత్యం, పిట్టల మల్లేశం, సాయి చందు, సురేష్ బుర్ర కృష్ణ ,కనకం సాగర్ ఉలుగొత్తుల రవి, మధుకర్ ,కొత్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ముదిరాజ్ మహాసభ ఇంచార్జిగా నిమ్మల అంజయ్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ మిమ్ములను జాతిరత్న గౌరవ శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశానుసారము కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ముదిరాజ్ మహాసభ ఇంచార్జిగా కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామానికి చెందిన నిమ్మల అంజయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలను సమీకరిస్తూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నియమ నిబంధనలకు లోబడి ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభకు విధేయులై బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ జాతి సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి సాధ్యమైనంత కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ శ్రీరాముల వారి అక్షింతలు సంపర్క్ శ్రీ రాజరాజేశ్వర కాలనీ 37 డివి జన లో వరాల దేవేందర ఆధ్వ ర్యంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, పాపారెడ్డి, రవి ,శరత్, ఆర్ శ్రీనివాస్ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



మహాత్మనాగర్ గ్రామంలో ఇటీవల మరణించిన అరుకాల రాంబాయ్ కుటుంబ సభ్యులను ఉల్లేగల సేవ ట్రస్ట్ ఆధ్వర్యం లో పరామర్శించి 50 కిలోల బియ్యంను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగుల నవీన్,అక్షయ్, ప్రేమ్ చంద్,నవీన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇండో అమెరికన్ ఫిజీషియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య , ఇల్లందకుంట**




ఇల్లందకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇండో అమెరికన్ ఫిజీషియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. భారతదేశ మూలానికి చెందిన అమెరికా వైద్యుల సంఘం గ్రామీణ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామ దత్తత పథకం కింద ఇల్లందకుంటను ఎంపిక చేసుకోవడం జరిగిందని సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, మూత్రపిండాల సమస్యలు, రక్తహీనత, ఊబకాయం మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఇండో అమెరికన్ ఫిజీషియన్ ఆర్గనైజేషన్ డాక్టర్లను అభినందించారు.

## క్రీడ వస్తువులు అందజేత

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం వాలీబాల్ క్రీడాకారులకి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్ వాలీబాల్ అందజేశాడు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులు క్రీడలో ఉన్నత ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో తమ ప్రతిభను చాటాలని అన్నారు క్రీడలతో పాటు చదువులో సైతం ముందుండాలని క్రీడాకారులకు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## బహిరంగ ప్రకటన

M/S. సంతోష్ గ్రానైట్స్ Sy.No. 438/1, ఆకునూర్ (గ్రా).సైదాపూర్ (మం.) కరీంనగర్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం వారికి తమ 11.00 హెక్టార్ల కలర్ గ్రానైట్ క్వారీ ప్రాజెక్టుకు SEIAA (స్టేట్ లెవెల్ ఎన్విరన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ) పర్యావరణ మరి యు అటవీ మంత్రిత్వ శాఖ,తెలంగాణ రాష్ట్రం వారి నుండి ఎన్విరన్మెంటల్ ఎన్విరన్మెంటల్ క్లియరెన్స్ లభించింది. క్లియరెన్స్ లెటర్ ఆర్డర్ నం. SEIAA/TS/OL/KRM-31/2017 .తేదీ.06.05.2017. పై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాద్ నందు లభించును.

సం.
ప్రొప్రైటర్

# ఒత్తిడి నుండి ఉపశమనం కోసమే వన భోజనాలు

**- జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత**

**సూర్య జగిత్యాల**

ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి సిబ్బంది రిలీఫ్ కోసం ఆర్టీసీ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి. సునీత అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఆదివారం జగిత్యాల డిపోలో మేనేజర్



సునిత ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల వన భోజన కార్యక్రమం ఆట, పాటలు, డ్యాన్సులతో ఉల్లాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో రెండు దఫాలుగా సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిజ జీవిత%శీ%లో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ కార్మికులందరు వనబో జనాల పేరిట ఒకచోట కలిసి భోజనం చేయ డంతో పాటు కష్ట, సుఖాల గూర్చి చర్చించు కొవడం కొంత రిలీఫ్ ఇస్తుందని ఆమే పేర్కొన్నారు. కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలు, డ్యాన్సులు, కోలాటం ఆడి రోజంతా ఉల్లాసంగా గడిపారని అన్నారు. ఇటువంటి



కార్యక్రమాల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు డిఎం సునీత స్వయంగా అన్నం వడ్డించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) హిమబిందు, సుపరింటెండెంట్ జగదీశ్వరి, మెకానిక్ ఫోర్ మెన్ కవిత, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికల్, సెక్యూరిటీ, సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి మేదరి (మహేంద్ర) సంఘం అధ్యక్షునిగా చిలివేరి రాజయ్య

**- అధ్యక్షునిగా చిలివేరి రాజయ్య - కార్యదర్శిగా మామిడిపెల్లి గోపాల్**



**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ మేదరి (మహేంద్ర) సంఘం అధ్యక్షునిగా చిలువేరి రాజయ్య ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు గైని లచ్చన్న, రాష్ట్ర ఎన్నికల అధికారి మాదిరే నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికలలో అధ్యక్షునిగా చిలివేరి రాజయ్య, కార్యదర్శిగా మామిడిపెల్లి గోపాల్ లు ప్రత్యర్థుల పైన కొద్ది ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ సంఘ సభ్యుల సూచనలతో సంఘ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. సంఘంలోని సమస్యల పరిష్కారానికి సంఘ సభ్యులు కలిసికట్టుగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు మామిడిపల్లి వెంకట నరసయ్య, యువజన సంఘం అధ్యక్షులు కనికరపు శ్రీనివాస్, సారంగాపూర్ మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, బీర్పూర్ మండల అధ్యక్షులు మామిడిపెల్లి శ్రీనివాస్, బీర్పూర్ కంకాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శనిగరపు రవీందర్, జగిత్యాల జిల్లా సహాయ ప్రచార కార్యదర్శి ఉరే రమేష్, పిల్లి బాలకృష్ణ సహాయ ఎన్నికల అధికారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు వర్తక నూతన కాలమాని ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల టౌన్**



మున్నూరు కాపు వ్యాపారుల సంఘం జగిత్యాల పట్టణ అద్యక్షులు దీటి అంజయ్య పటేల్, ప్రదాన కార్యదర్శి జంగిలి రవి ఆద్వర్యంలో 2024 క్యాలెండర్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వోడ్నాల రాజశేఖర్, కళ్యాణ మండపం అద్యక్షులు బండారి రాజ్ కుమార్, సెంట్రల్ సెన్సార్ పిల్మ్ బోర్డు మెంబర్ కొక్కు గంగాధర్, అడ్వకేట్, గోవిందుల రాజన్న, పుప్పాల అశోక్, జంగిలి మల్లికార్జున్, ఎర్ర నర్సన్న,పిట్ట రాములు, కౌన్సిలర్లు సమీండ్ల శ్రీనివాస్, తోట మల్లికార్జున్, పిట్ట ధర్మరాజు, చుక్క నవీన్, కూతురు శేఖర్, కొలగాని సత్యం, డా. పూరేల్ల సురేష్, సంఘం సలహా దారులు బారతపు లింగారెడ్డి, జంగిలి చంద్రమౌళి, వంగల రమేష్, కిలాగడ్డ గంగన్న, చిట్ల రవి,ములాసపు రాజన్న,బైరం హరి కిరణ్,అంగలి రాజన్న,అత్తినేని శ్రీనివాస్, చందోళి పాపన్న, లైసెట్టి వెంకటి,ఆకుల నాగరాజు,చిట్ల రమణ, చీటీ లక్ష్మీ నారాయణ, పిట్ట రాజి రెడ్డి, కొక్కుల నవీన్,ఎనుగుల రాజేందర్, అయ్యోరి సుధాకర్, దండే వెంకటి,జున్ను రమేష్, చిట్ల శ్రీనివాస్, కొత్త నరేష్, రామిడి సాగర్, మెరుగు శ్రీనివాస్, బూర సునీల్, జవ్వాజి రవి,గడ్డం ఆంజనేయులు కార్యవర్గం ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, చెవుల రవీందర్, అత్తినేని రవి కోశాధికారి తూం గంగాదర్,సహాయ కార్యదర్శులు కొలగాని మహేందర్, సమీండ్ల చిరంజీవి డైరెక్టర్ లు న్యాలం రవీందర్, గుండి నాగరాజు, వోడ్నాల రవీందర్, రాఘంశెట్టి రాజేందర్ మరియు కుల బాందవులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు ఇక ఆలస్యమేనా?

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లో ఏ గ్రామం లో చూసిన గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి అని ముగ్గురు నలుగురు కలిసిన సందర్భం లో గ్రామ కూడలి వద్ద హెటల్ వద్ద ఇదే చర్చ జరుగుతోంది. దీనికి కారణం ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయితీ పాలక వర్గాల పరిపాలన సమయం ఈ నెల చివరి కి అయిపోతుంది. దీంతో ఈ లోపు ఎన్నికలు జరుగుతాయా లేదా అనే చర్చ గ్రామాలలో విపరీతంగా జరుగుతుంది. ఇంక దాదాపు గా ఇరవై రోజుల సమయం మాత్రమే ఉన్నది ఇప్పటి వరకు గ్రామ పంచాయితీ పాలక వర్గాల ఎన్నికల కు సంబందించిన వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ తీసుకోలేదు. దీంతో పాలక వర్గాల పరిపాలన సమయం తరువాత గ్రామాల పరిపాలన ఎవరు నిర్వహిస్తారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం అధికారుల పాలన ను తీసుకొస్తుంది అని గ్రామాలలో విపరీతంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఒక వేల పార్లమెంటు ఎన్నికల తరువాత గ్రామ పంచాయితీ పాలక వర్గాల ఎన్నికలు నిర్వహిస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నదని గ్రమాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు.గ్రామాలలో గ్రామ పంచాయితీ పాలక వర్గాలు లేకపోతే గ్రామ ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది. ప్రజలకు త్రాగు నీరు, అందించడం కావచ్చు, డ్రైనేజీ ల శుభ్రం చేయడం,గ్రామాలలో వీది




దీపాలు వెలిగించడం ఇలాంటి వాటికి అనేక రకాలుగా ఇబ్బంది అవుతుంది ఇవి మాత్రమే కాకుండా మరిన్ని సమస్యలు ఉత్పన్నం అయి అవి మరింత జటిలం అవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయితీ పాలక వర్గాల కు సమయం పూర్తి అయిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## సూర్య జగిత్యాల

## బిజెపి గ్రామ కమిటీ ఎన్నిక

**సూర్య ఎండపల్లి**



మండలం లోనిగుల్లకోట గ్రామంలోబీజేపీ మండల అధ్యక్షుడు రావు హన్మంతు రావు, కొమ్ము రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి పొన్నం నరేష్, గొల్లపెల్లి సత్తయ్య ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షునిగా పొన్నంకిరణ్, ,అమరగొండ రాజు-ప్రధాన కార్యదర్శిగా బుర్ర శ్రవణ్, గొల్లపెల్లి అంజి ఉపాధ్యక్షులుగా,కార్యదర్శిలుగా,బుర్ర శ్రీకాంత్, గొల్లపెల్లి సాయిబాబా, మెరుగు తిరుపతి,కాటు నగేష్ బీసీ సెల్ అధ్యక్షులు గా, మూలప్రశాంత్, యూత్అధ్యక్షులుగొల్లపెల్లి రాంచరణ్ ,యూత్ ఉపాధ్యక్షులు ,ధనాల పవన్ - ప్రధాన కార్యదర్శి గుండావెంకటేష్ ,కార్యదర్శి సోషల్ మీడియా ,బాయి సాయి, అమరగొండ అఖిల్, అమరగొండ అజయ్ బుసరపు అనీల్ ,పొన్నం మణిగుల్లకోట బిజెపి కమిటీమండల్ సోషల్ మీడియా ఇంచార్జ్, అమరగొండ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు శ్రీ అయోధ్య సీతారాముల వారి అక్షింతలు పంపిణీ

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన య కీన్ పూర్ లో ఆదివారం శ్రీ అయోధ్య సీతారాముల వారి అక్షింతలు ఎదుర్కోలు చేసి గడపగడపకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పంచముఖ హనుమాన్ దేవాలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ప్రధాన వీధుల కుండా మహిళలు ,భక్తులు మంగళ హారతులతో ఊరేగింపు నిర్వహించి గడపగడపకు అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

**సూర్య ధర్మపురి:**



కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణకుమార్ కు కంప్యూటర్ ఆపరేటర్ల సంఘ నాయకులు విన్నవించారు. రెవెన్యూశాఖ లో దాదాపు 700 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారని, అందులో 302 వారికి మాత్రమే బడ్జెట్, సంక్షన్ ఆర్డర్స్ ఉన్నాయని తెలిపారు. మిగితా వారు కూడా గత 5 నుండి 15 సంవత్సరాలుగా పని చేస్తున్నా వారికి గత 31 నెలల నుండి జీతాలు రాలేవన్నారు. ఉద్యోగ భద్రత లేదని, వారికి పెండింగ్ లో ఉన్న జీతాలు రిలీజ్ చేసి ఉద్యోగ భద్రత, టైపిస్టు కం కంప్యూటర్ ఆపరేటర్ శాంక్షన్ ఆర్డర్స్ ఇప్పించాలని కోరారు. వారి సమస్యలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలని పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శనివారం రాత్రి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడ్లూరి వారి సమస్యలను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు తీసుకెళ్లి కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని పురాతన దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కొతాయి ఉత్సవం వన మహొూత్సవం వైభవంగా జరిగినది. ఉత్సవంలో భాగంగా ప్రత్యేక అభిషేక అర్చనలు భజనలు ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి,శ్రీనివాసచారి,ఈవో ఎం.విక్రమ్,జూనియర్ అసిస్టెంట్ పి.నర్సయ్యు,ఆండల్ గోష్టి బృందం భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# "లంక సదయ్య" కె ఎంపీ టికెట్ కేటాయించాలి

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**

గత రెండు దశాబ్దాల కాలంగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఓటమి ఎరుగని కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత మల్యాల సర్పంచ్ లంక సదయ్య కు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య అన్నారు. ఆదివారం ఆయన సూర్య దినపత్రికతో మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ప్రజల శ్రేయస్సు ప్రధాన కర్తవ్యం గా పనిచేసి, వివిధ దళిత సంఘాల నాయకుల మద్దతు, ప్రజా ప్రతినిధిగా ప్రజల మన్నలను అందుకున్న లంక సదయ్యకే ఎంపీ టికెట్ కేటాయించాలన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా పనిచేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నామ న్నారు. ఈమెరకు అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగిన మాజీ జెడ్పీటిసి కి కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీస్సులు కోరుతున్నా మని, నాటి నేటి, పెద్దపల్లి శాసనసభ్యులు, చింతకుంట విజయ రమణారావు, కాల్వ శ్రీరాం పూర్ జెడ్పిటిసి గా ఎంపీపీగా పనిచేసిన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, గోపగాని సారయ్య గౌడ్ సహకారంతో మొదలైన రాజకీయ ప్రస్థానం లంక సదయ్యను, ఓటమి ఎరుగని నాయకునిగా నిలబెట్టిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రమణారావు గెలుపు కోసం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహించి గెలుపు కోసం కృషి చేశారన్నారు. 2001 నుండి 2006 వరకు కాల్వ





శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ సర్పంచ్ గా విధులు నిర్వహించిన లంక సదయ్య గ్రామ అభివృద్ధికి విశేష కృషిచేసి, గ్రామ ప్రజలతోపాటు మండలంలో ప్రజల మన్ననలు , అధికారుల ఆశీస్సులను పొందారని. కాల్వ శ్రీరాంపూర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా 2004 నుండి 2008 వరకు కొనసాగారని, 2008 నుండి 2010 వరకు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగారని వివరించారు. 2010 నుండి 14 వరకు తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా చేశారన్నారు. 2014 నుండి 19 వరకు తెలంగాణ రాష్ట్ర సమితి నుండి కాల్వ శ్రీరాంపూర్ జెడ్పీటిసిగా ఎన్నికై మండలంలోని వివిధ ప్రాంతాలలో ప్రజల రైతుల సమస్యలతో పాటు దళిత బడుగు, బలహీన వర్గాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అండగా నిలిచారన్నారు. లంక సదయ్య 2018 సంవత్సరంలో శాసనసభ ఎన్నికలకు ఒక సంవత్సరం ముందు ప్రస్తుత పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో మంథని శాసనస´భ్యులు, నేటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని,2021 వ సంవత్సరంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన లంక సదయ్య దళితులు సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా సాంస్కృతికంగా చైతన్యవంతులు కావాలని ఉద్దేశ´ంతో పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడమే కాక దళితుల చైతన్య వంతం కోసం సదస్సులు నిర్వహించి చైతన్య పరిచారని చెప్పుకొచ్చారు. జిల్లాలోని గ్రామ గ్రామా న అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాల నిర్మాణం కోసం కృషి చేశారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెను మార్పులు జరిగే అవకాశాలు లేకపోలేదని. మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ జెర్పీటికి లంక సదయ్య అన్ని కుల సంఘాలతో పాటు ,అన్ని వర్గాలతో సం బంధాలు ఉన్నవని, రెండు దశాబ్దాలుగా రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న లంక నదయ్య సామాజిక కార్యక్రమాలు నేపట్ట డంలో కూడా తనకు తానే సాటి అని కొనియా డారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజ కవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో, సన్నిహిత సంబంధాలు ఉన్న మిత్రులు, రాజకీయ సన్నిహితులు సామాజిక నాయకులు పుష్కలమైన పరిచయాలు ఉన్న లంక సదయ్య రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుండి ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అందుకు మా మద్దతు పుష్కలంగా ఉందని గాజన వేన సదయ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక్కసారి ఆలోచించి పెద్దపెల్లి నియోజకవర్గానికి చెందిన లంక సదయ్యకు ఎంపీ టిక్కెట్ కేటాయించి అధిష్టానాన్ని ఆయన కోరారు.



సూర్య పెద్దపల్లి

## జె కె ఏ షోటోకాన్ కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్



**సూర్య మంథని**

శ్రీ లక్ష్మి భారతి ఫంక్షన్ హాల్ మంథని లో షోటోకాన్ కరాటే ఇన్ స్ట్రక్టర్ కో%శీ%ద్ర నాగరాజు ఆధ్వర్యంలో 50 విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు నిర్వహించటం జరిగింది. అత్యధిక ప్రతిభను కనబరచిన విద్యార్థులకు 18 జూనియర్ రెడ్, 20 ఎల్లో బెల్ట్ , 6 గ్రీన్, 3 పర్పుల్, 3 బ్రౌన్ బెల్టులు, ప్రశంసాపత్రం ప్రదానం చేయటం జరిగింది. అలాగే న్యూ ఢిల్లీ లో జరిగిన ఎస్. జి. ఎఫ్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో అండర్ 17, - 35 కేజీ విభాగంలో బేర ఆదిత్య తేజకి బ్రౌంజ్ మెడల్ సంపాదించుకున్న సందర్భంగా సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన గ్రేడింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయటం జరిగింది. కరాటే వలన క్రమ శిక్షణ, శరీర దృఢత్వం, ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుంది అని, అలాగే ఈ రోజుల్లో మహిళలు ప్రత్యేకంగ కరాటే ఆత్మ రక్షణ కొరకు నేర్చుకోవాలని చెప్పటం జరిగింది. గ్రేడింగ్ టెస్టు కి షోటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య గారు పర్యవెక్షించం జరిగింది. ముఖ్య అతిథులుగా మంథని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో రామ మందిరం అక్షింతలు వితరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామం లో గోకుల్ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నుంచి అయోధ్యలో భవ్యమైన రామ మందిరం కోసం పూజ జరుపబడిన అక్షింతలు తీసుకున్న అనంతరం వితరణ కార్యక్రమన్ని గోకుల్ నగర పుర వీధుల్లో కోలాటం మరియు భజన కార్యక్రమాలు చేస్తూ మహిళలు మంగళహారతులు తో స్వాగతం పలుకుతూ అక్షింతలు తీసుకోవడం జరిగింది. ఇట్టి వితరణ కార్యక్రమం శోభాయమానంగా ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగ మల్లయ్య, మేకల ఓదెలు, శీలం కొమురయ్య, బనుక అంజయ్య ,బుట్టి రాజయ్య, శీలం లక్ష్మణ్, శీలం మల్లేష్, మేకల మారుతి, గడ్డి శ్రీకాంత్, శీలం రాజు, చిరుగు సూర్యం, అనవేని ఓదెలు, అనవెని కుమార్, బనుక కొండయ్య, గొల్లపల్లి అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు జ్ఞాపిక అందజేసిన శ్రీ పాద సేవా సమితి అధ్యక్షుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి శ్రీ పాద సేవా సమితి అధ్యక్షుడు వేదాంతం పవన్ కుమార్ జ్ఞాపిక ని అందచేశారు. హైదరాబాద్ లో ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని, వైద్య, ఆరోగ్య ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన శైలజా రామయ్యర్ ని శ్రీ పాద సేవా సమితి అధ్యక్షుడు వేదాంతం పవన్ కుమార్ కల్సి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రత్నాపూర్ లో కేంద్ర పథకాలపై సంకల్ప యాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై సంకల్పయాత్ర వ్యాన్ ద్వారా ప్రచారం నిర్వహించారు. వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర (వి.బి.ఎస్.వై) లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉజ్వల గ్యాస్, పీ.ఎం ప్రణయ్, పోస్టల్ స్కీమ్స్, గృహ నిర్మాణాలు, ఇతరత్ర పథకాలపై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లె ప్రతిమ పీవీ రావు, కె.వి.కె సాయిల్ సైంటిస్ట్ పిల్లి కిరణ్, వ్యాన్ ఇంచార్జ్ సాయికిరణ్,ఏ.ఎన్.ఎం మన్నాల రాణి, ఆశా వర్కర్లు మేడ స్వరూప, అంగూరి విజయలక్ష్మి, గడ్డం సునీత, పంజా సునీత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్ఎఫ్ సిఎల్ సీజీఎం సుధీర్ కుమార్ ఝా

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్ సిఎల్) సిజిఎం సుధీర్ కుమార్ ఝా ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను ఇక్కడి ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం లోకి అడుగుపెట్టిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని సీజీఎం ఎమ్మెల్యేను సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్ సిఎల్ కు సంబంధించిన యూరియా ఉత్పత్తి, ప్రజా సంబంధాలు ఇతరత్రా అంశాలను ఎమ్మెల్యే సీజీఎం ను అడిగి తెలుసుకున్నారు. ఝా వెంట ఆర్ఎఫ్ సిఎల్ కు చెందిన ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## అభయహస్తం ఆన్లైన్ పనులను పరిశీలించిన డీపీఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో ప్రభుత్వ అభయహస్తం దరఖాస్తు ఆన్లైన్ పనులను ఆదివారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పరిశీలించారు. ప్రజా పాలనలో 7939 అభయహస్తం దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ఈ దరఖాస్తులన్నీ ఆన్లైన్ చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో తూముట్ల విజయకుమార్, తహసీల్దార్ మోహన్ రెడ్డి, ఎంపీఓ శేషయ్య సూరి ఉన్నారు.

## శాంప్లింగ్ మజ్దూర్ భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏపిఏ ఏరియా లో ఖాళీగా ఉన్న 3 శాంప్లింగ్ మజ్దూర్ క్యాటగిరి-1 పోస్టుల ఎంపిక కొరకు ఆదివారం సెంటినరీ కాలనీ లోని ఎంవిటీసీ కార్యాలయం నందు అభ్యర్థులకు రాత పరీక్షను నిర్వహించడం జరిగింది. ఇట్టి పోస్టుల కొరకు 96 మంది అర్హత గల ఉద్యోగులకు హాల్ టికెట్లను జారీ చేయగా, 79 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనారు. పరీక్ష నిర్వహణను ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ-3 ఇంచార్జ్ జీఎం నలజాల రాధాకృష్ణ లు సందర్శించి పర్యవేక్షించారు. పరీక్ష ఫలితాలను సాయంత్రం జీఎం. కార్యాలయము నందు ప్రకటించారు. ఇట్టి పరీక్ష నిర్వహణ లో ఆర్జీ-3 ఎస్వోటు జీఎం సి.హెచ్.వెంకట రమణ, నాణ్యత అధికారి బి.వి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మీ నారాయణ,ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, డివైపిఎం జీ. శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారులు పి.రాజేశం, ఎం.డి. మతీన్ హుస్సేన్ లతో పాటు ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ఇంటా... ఘనంగా పడిపూజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఎంపీటీసీ దర్మల రాజ సంపత్ ఇంటా శనివారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భక్తులు భారీగా పాల్గొని కీర్తనలు,పూజలు చేశారు. అయ్యప్ప నామ స్మరణతో ఈ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ జాహెద్ పాషా తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ కోరారు.

# కోరుట్ల నియోజకవర్గంలోఅవినీతి రహిత పాలనను కొనసాగిస్తాం

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులుజువ్వాడి కృష్ణారావు**



**సూర్య -కోరుట్ల**

కోరుట్ల నియోజకవర్గం లో అవినీతి రహిత పాలనను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు . ఆదివారం పట్టణం లోనిజువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్లనియోజకవర్గంలో గతంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అవినీతిరహిత పరిపాలన చేశారని ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలందరికీ మేలు జరిగే విధంగా పరిపాలన కొనసాగిందని ,ఇప్పుడు కోరుట్ల నియోజకవర్గం లో అలాంటి పరిపాలన రావాలని తాము కోరుకుంటున్నామని, ఇప్పటివరకు నియోజకవర్గంలో కమిషన్ల దందాలు చేశారని వారికి అధికారులు కూడా వత్తాసు పలికారని అవినీతిలో భాగం పంచుకున్నారని ,ఇకపై అలాంటి అధికారులకు ఏ లాంటి అవినీతికి ఆస్కారం లేదని ఎవరైనా అలాంటి వారు ఉంటే స్వచ్ఛందంగా నియోజకవర్గం నుండి వేరే చోటు కు వెళ్లిపోవాలని, ఇసుక మాఫియా భూమాపియా కాంట్రాక్టు పనులలో అవినీతి ,తదితర ప్రజా వ్యతిరేక కార్యకలాపాలుబి ఆర్ఎస్ పాలనలో చేశారని ,ఇకనుండి అలాంటివన్నీ మానుకోవాలని అలాంటి అధికారులు ఎవరైనా ఉంటే వేరే చోటికి వెళ్లి స్వచ్ఛందంగా వెళ్లి పోవాలనిఅన్నారు .ఈ సంక్రాంతి తర్వాత గతంలో జువ్వడి రత్నాకర్ రావు ఉపయోగించినటువంటి సెల్ ఫోన్ నెంబర్ ఒక టోల్ ఫ్రీ నెంబర్ లాగా పెడతామని నియోజకవర్గంలో ఏ అవినీతి జరిగినా ఏ పౌరుడైన ఏ అధికారి అవినీతికి పాల్పడినఎవరైనా ఆధారాలతో సహా ఆ నెంబకు మెసేజ్ చేయవచ్చునని అలా ఆధారంతో సహా పంపిన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుని అవినీతి రహిత పాలన నియోజకవర్గంలో ప్రజలకు అందే విధంగా చూస్తామని కృష్ణారావు అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అవినీతి రహిత పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారని ఇది కోరుట్ల నియోజకవర్గంలో కూడా అమలు చేస్తారని ఇక్కడ ఏ అవినీతి జరిగినా తాము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని కృష్ణ రావు అన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,మండల అధ్యక్షుడు కొంతం రాజం, కౌన్సిలర్లు ఏం బేరి నాగభూషణం ,మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్ నాయకులు సంఘ లింగం ,నయీమ్, రియాజ్ ,ధనని లక్ష్మణ్, బన్న రాజేష్ మ్యాదరి లక్ష్మణ్ , చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ కుమార్ పై అసత్య ప్రచారం సరికాదు

**ు టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్**



కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పై సోషల్ మీడియాలో బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు ఇప్పటికైనా ఆపాలని, అసత్య ప్రచారాలు చేయడం సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఒక వార్తను ప్రచురించేటప్పుడు అన్ని విధాల వివరాలు తెలుసుకొని ప్రచురించాలన్న మీడియా విలువలు కూడా లేకుండా తీన్మార్ మల్లన్న ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇష్టం వచ్చినట్లు పేపర్, ఛానల్ ఉంది కదా అని తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. క్యూ న్యూస్ లో తీన్మార్ మలన్న స్వప్న అనే యువతికి జెన్ కో లో అర్హత లేకున్నా సిఎండి ప్రభాకర్ రావు ఉద్యోగం ఇచ్చారని, ఆమె వినోద్ కుమార్ అన్న కూతురు అని తప్పుడు వార్త ప్రచురించడం ఎవరి మెప్పు కోసమో ప్రజలకు తెలుసునన్నారు. వినోద్ కుమార్ కు అన్ననే లేడన్న విషయం తెలియకుండానే స్వప్న ఎవ్వరో, ఎమిటో తెలియకున్నా, వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. సమాజంలో మంచి పేరున్న ఒక నాయకుడిని బదనాం చేసే ముందు క్రాస్ చెక్ చేసుకొని వార్త ఇవ్వాలన్న విషయం తెలియకపోవడం బాధాకరమన్నారు. తీన్మార్ మల్లన్న జర్నలిజం ముసుగులో వ్యాపారం చేస్తూ, అక్రమ సంపాదనకు పాల్పడుతున్నాడని శ్రీనివాస్ ఆరోపించారు. బోయినపల్లి ఇంటి పేరు ఉన్నంత మాత్రాన ఎవరేంటో తెలియకుండానే వినోద్ కుమార్ తో బంధుత్వం అంటగట్టి ప్రతిపక్షలతో కుట్ర చేసి పార్లమెంట్ ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తే నిజాలు బయటపడిన తర్వాత ప్రజలు ఆయనను నమ్మరని అన్నారు. ఎన్నో పదవులను అలంకరించి రాజకీయంగా మంచి పేరు తెచ్చుకున్న వినోద్ కుమార్ ను అవినీతి, ఆరోపణలతో బధానం చేయాలని చూస్తే సహించేది లేదని, వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ఇవ్వడం ఏమిటి అని ఆయన అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ను ఓడించాలనే ఉద్దేశంతో ఇలాంటి తప్పుడు వార్తలు కథనాలు ప్రచారం చేయడం లేని సంబంధాలు అంటగట్టడం సరికాదని ఆయన అన్నారు.

# దోస్తు కుటుంబానికి చేయూత

**- ఆర్థిక సాయం అందజేసిన స్నేహితులు**

**సూర్య కోనరావుపేట(03)**



ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన దోస్తు కుటుంబానికి అతని స్నేహితులు చేయూతనందించారు. కుటుంబానికి ఆర్థిక సాయం చేసి భరోసానిచ్చారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్ ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల లో గత నెల 25న ట్రాక్టర్ ప్రమాదంలో మరణించాడు. పేదరికంలో ఉన్న శ్రీను కుటుంబానికి తన స్కూల్ స్నేహితులు చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్నేహితులంతా పోగు చేసిన రూ.20 వేలను శ్రీను భార్యకు అందజేశారు. ఏదైనా ఆపదలో ఉంటే తమవంతు సహకారం అందిస్తామని కుటుంబానికి భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లు ఇస్తారీ ప్రవీణ్, యాస్మిన్ పాషా,బుర్ర బాలకిషన్, దుద్దెటి పర్శరాములు, కొలనూరి పూర్ణచందర్, సాంబ రాధ , కమల, సౌజన్య, వనిత, షాకేరా, మాధవి పాల్గొన్నారు.

# రజక, నాయి బ్రాహ్మణులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు హర్షణీయం

**సూర్య, వీణవంక**



రజక, నాయి బ్రాహ్మణ వృత్తుల నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం 79 కోట్ల 85 లక్షలు విడుదల చేయడం హర్షనీయం అని తెలంగాణ రజక సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ అన్నారు. వీణవంకలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రజక, నాయి బ్రాహ్మణుల కులవృత్తులను గుర్తించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బకాయిలు చెల్లించకపోతే రజకులు బిల్లులు కట్టాలని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన అప్పటి ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు రజక, నాయి బ్రాహ్మణుల వృత్తి కష్టాలను గుర్తించి 79 లక్షల 85 కోట్లను విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడ సమ్మయ్య, తడిగుప్పుల రవి, బిక్షపతి, సంపత్ పాల్గొన్నారు.

# ముత్యంపేట పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కట్కూరి రాజేశం



**సూర్య మల్యాల**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఆదివారంపద్మశాలి సంఘం నూతన కార్యవర్గం కమిటీ నిర్వహించారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడి గాట్కూరి రాజేశం, గౌరవ అధ్యక్షులుగా పన్నాటి మల్లేశం, ఉపాధ్యక్షులు వేముల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బాలే శ్రీనివాస్, కోశాధికారి బాలేశ్రీనివాస్, సంముక్త కార్యదర్శి రాజు, కార్యవర్గ సభ్యులు పన్నాటి శ్రీనివాస్, అన్నందాసుల శ్రీనివాస్ ,పన్నాటి మహేష్ ,వేముల శ్యామల, బాలేలక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

టీఎస్ఐడీసి మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి తల్లి ఈద కమలా దేవి మృతి చెందగా కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పరామర్శించారు. వీరితో పాటు కరీంనగర్ పట్టణంలోని గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు దేశినేని శివకుమార్, బొల్లెనేని తిరుపతమ్మలు మృతి చెందగా మృతుల కుటుంబాలను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, మేయర్ సునీల్ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పౌరసరఫరాల శాఖ మాజీ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కుల నాగరాజు, దూలం సంపత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# లంబాడి పల్లెల్లో ఉచితం వైద్య శిబిరం

**సూర్య మల్యాల**



మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామంలో ఆదివారంజగిత్యాల అర్జున్ పిల్లలహాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా 135మంది చిన్నారు లకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి తిరుపతి ,ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్ ,మై విలేజ్ షో యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు గంగవ్వ ,మిల్కూరిఅంజయ్య ,అనిల్, శివకృష్ణ, రాజు, చందు, గంగారెడ్డి,మామిడి నాగరాజు, తిరుపతి, కట్కూరికరుణాకర్, తిరుమల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**సూర్య, వీణవంక**



తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వీణవంక ఎస్ఐ వంశీకృష్ణ హెచ్చరించారు. వీణవంక మండల కేంద్రంలో ఆయన ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి వాహన చోదకులకు బ్రీతింగ్ ఎనలైజర్ చే పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాన్ని నడిపినట్లతే చర్యలు ఉంటాయని చెప్పారు.

# ముంపుగ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి

## - రుద్రవరంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



ముంపుగ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకు వెళుతూ మంగళ హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్, నేతాజీ, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి గల నివాళులు అర్పించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన రెండు వంట గదులను,మహిళ సమైక్య భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రుద్రవరం గ్రామానికి సంబంధించినటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి చేసుకొని వాటిని తన చేతులమీదుగా ప్రారంభోత్సవ%శీ% చేసుకునేందుకు తనను ఆహ్వానించిన పాలకవర్గనికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని మహిళలు అందరూ ఒకేచోట సమావేశమయ్యేందుకు వీలుగా మహిళసమైక్య భవనాలు ఉపయోగపడతాయని అన్నారు..త్రాగు నీటి కోసం నూతన నీటి శుద్ధజల కేంద్రాలని ప్రారంభించుకోవడం అభినందనీయం అన్నారు.. మొన్న జరిగిన ఎన్నికల్లో వేములవాడ శాసనసభ్యులుగా నా గెలుపుకు సహకరించిన ముంపు గ్రామల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముంపు గ్రామాల సమస్య తెలిసినవాడిగా 14 సంవత్సరాల నుండి ముంపు గ్రామాలపై పోరాటం చేసిన వాడిగా ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు..గతంలో ఇప్పుడు ఉన్నా ప్రభుత్వ పెద్దలు ముంపు గ్రామాల సమస్యలపై పోరాటం చేసిన పోరాటంలో వారు కూడా భాగం పంచుకున్నారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము,ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పెంపు చేశామన్నారు..మిగతా గ్యారెంటీలను తప్పు కుండా అమలు చేస్తామని అన్నారు. కేవలం ఎన్నికల వరకే రాజకీయాలని అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తన గెలుపులో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## అలరించిన ముగ్గుల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వెలమ సంక్షేమ మండలి ఆధ్వ ర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రంగవల్లుల పోటీలను నిర్వహించారు.మహిళలు భారీగా తరలివచ్చి రంగు రంగుల ముగ్గులను వేసి అందరిని ఆకట్టుకున్నారు. వెలమ సంక్షేమ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అందమైన ముగ్గులను తిలకించి మహిళలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు,ఉపాధ్యక్షులు దశరథం రావ్, నర్సింగారావు,మేఘమాల, కోశాధికారి వేణుగోపాలరావు,కార్యదర్శి కడపర్తి అనిల్ రావు, కిరణ్ రావు,జూపల్లి శ్రీలత, పాపారావు,సురేందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు న్యాయవాది కి సన్మానం

**సూర్య బోయినపల్లి**




కరీంనగర్ నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో సామాజిక సేవకుడు న్యాయవాది, జర్నలిస్టు అతికం రాజశేఖర్ గౌడ్ కు ఘన సన్మానం నిర్వహించి మెమెంటోను అందజేశారు. బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ గౌడ్ గత పదిహేళ్లుగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎంతోమంది కి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను సామాజిక సేవా విభాగంలో ఉత్తమ అవార్డును పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అందజేశారు. మెమొంటోను న్యాయ కళాశాల ప్రొఫెసర్ల చేతులు మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జూనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిరిసిల్ల పద్మశాలి నాయకులకు ముంబైలో సన్మానం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ గెంటియాల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచం దర్లకు ముంబైలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఆదివారం ముంబై వర్లీ లో మార్కం డేశ్వర స్వామి దేవస్థానం వద్ద అయ్యప్పస్వామి భక్త మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడి పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ సునీల్ షిండేతో పాటు సిరిసిల్ల మునిసిపల్ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముంబాయి వర్లి పద్మశాలి సమాజ సుదారక మండలి అధ్యక్షులు వాసాల శ్రీహరి (వంశీ), ఆంధ్రమహా సభ కార్యవర్గ సభ్యులు సిరిమల్లె శ్రీనివాస్, గుడ్ల నరేష్, వేముల మనోహర్ పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లో ప్రజా పాలన దరఖాస్తులు నమోదు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తు సమాచారాన్ని అత్యంత జాగ్రత్తగా ఆదివారం ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేస్తున్నట్లు ఎంపీడీవో నల్ల రాజేందర్రెడ్డి తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దరఖాస్తులోని అన్ని అంశాలను నమోదు చేస్తున్నామని ఈనెల 17 వరకు పూర్తిస్థాయిలో నమోదు. తాసిల్దార్ పుష్పలత ,ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్ దరఖాస్తు నమోదు. ఈ కార్యక్రమంలో ఆనంద్ ,మల్లేశం, నరేందర్, అనిల్ ,శ్రీకాంత్, సుజాత, రజిత, మమత ,భాగ్యలక్ష్మి, షబానా ,స్వప్న ,లక్ష్మి ,అశోక్, తిరుపతి ,గౌతమ్ ఉన్నారు.




## దీవించిన అవ్వకు 'ఆది' కానుక

**సూర్య వేములవాడ**



ఎన్నికల ప్రచార సమయం లో ఆది శ్రీనివాస్ కు తన పెన్షన్ డబ్బులు ఇచ్చి దీవించిన అవ్వకు ఆయన గెలిచి కానుక అందించి ఆశీర్వచనం తీసుకున్న ఘటన ఆదివారం చోటు చేసుకుంది. రుద్రవరం గ్రామానికి చెందిన బొమ్మ ముత్తవ్వ అనే వృద్ధురాలు ఆది శ్రీనివాస్ కు పెన్షన్ డబ్బులు ఎన్నికల ఖర్చుల నిమిత్తం ఇవ్వగా... ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం మొదటిసారిగా ఆదివారం రుద్రవరం లో పర్యటించారు. బొమ్మ ముత్తవ్వ ఇంటికి వెళ్ళి అవ్వకు పట్టు చీర బహూకరించారు. అవ్వ దగ్గర ఆశీర్వాదం తీసుకున్నారు. ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

**సూర్య బోయినపల్లి**



అయోధ్య భవ్య రామ మందిరములో జనవరి 22వ రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రము సందర్భంగా రాములవారి అక్షింతలు బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామంలో రెండవ రోజు ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుడి రవీందర్ రెడ్డి, మినుకుల శ్రీనివాస్,చేపూరి మైపాల్, గోగురి దామోదర్ రెడ్డి, బండారి మహేందర్,కొండ శంకరయ్య, పొన్నం అంజయ్య, రామ భక్తులు పిల్లలు పాల్గొన్నారు.

## టీం 39 ఆధ్వర్యంలో ముగ్గుల పోటీకి విశేష స్పందన

### -ఉత్సాహంగా పాల్గొన్న 224 మంది మహిళలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**






తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా ముగ్గులతో అలంకరించే సాంప్రదాయం కొనసాగించడం చాలా మంచి విషయమని అన్నారు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డా. పి శోభారాణి. రంగురంగుల రంగవల్లికలతో మహిళలు ఉత్సాహంగా ఇంటిముందు అలంకరించే ప్రత్యేకమైన పండుగ సంక్రాంతి అని అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 31వ వార్డు బద్దం ఎల్లారెడ్డినగర్ లో టీం 39 ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా డాక్టర్ శోభారాణి హాజరయ్యారు. కార్యక్రమంలో కట్ట మైసమ్మ ఆలయం నుండి 31వ వార్డు చివరి వరకు మహిళలు పలు రకాలైన రంగులతో వీధుల్లో అలంకరించిన ముగ్గులను డాక్టర్ శోభారాణి పరిశీలించారు. సుమారు 224 మంది మహిళలు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీలో ఆకర్షణీయంగా, సందేశాత్మకంగా ఉన్న ముగ్గులను ఎంపిక చేసేందుకు ఆమె ప్రతి వీధిలో తిరుగుతూ ముగ్గులను పరిశీలించి నోట్ చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డా. శోభారాణి, స్థానిక కౌన్సిలర్ తుమ్మ రాధ (రాజు)లు ముగ్గుల అలంకరణలో ప్రతిభ కనబరిచిన మొదటి 16 మందికి గ్యాస్ స్టవ్ లు, రైస్ కుక్కర్లు, హిట్ వాటర్ కెటిల్స్, తవ ఫ్రై పాన్స్ వంటి బహుమతులను అందజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ సమర్పకులు, ఎస్ఆర్ ఇంటర్నెట్ నిర్వాహకులు పాసికంటి లవన్ కుమార్, సహ నిర్వాహకులు శ్రీ వాసవి మెన్స్ వేర్, అన్నపూర్ణ ఎంటర్ప్రైజెస్, కనకదుర్గ ఎలక్ట్రికల్స్ అండ్ సానిటరీ లకు 31వ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలన భ్రష్టు పట్టించారు

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుల మాటలు కోటలు దాటాయని, ప్రజల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉండి పాలన భ్రష్టు పట్టించారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు, వాటిలో సమస్యలే టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కాలేదనడానికి తార్కాన మని కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. ప్రజల సమస్యలు తెలుసుకో వడానికి ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు అధికారులని ప్రతి ఊరిలోని, ప్రజల ఇంటి వద్దకే అధికారులను పంపి హామీలను తీర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం లో కార్యక్రమం చేపట్టామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజా పాలన సభలలో 1,90,965 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో మహాలక్ష్మి, గృహజ్యోతికి పథకాలకు ఎక్కువగా డిమాండ్ రాగా మిగతా పథకాలకు కూడా విపరీత స్పందన వచ్చిందన్నారు. అలాగే రేషన్ కార్డులు, సొంత సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ప్రతి సమస్య పట్ల సానుకూలంగా, పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. అన్నింటిని 100 రోజుల్లో అమలు దిశగా సాగుతున్నామన్నారు. సమస్యలపై ఇన్ని




దరఖాస్తులు వచ్చాయంటే గత ప్రభుత్వ పాలకుల అధ్వాన పరిస్థితికి అద్దం పడుతున్నదన్నారు. ప్రజలు తమ అభ్యర్థనలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారని, గడీల పాలన వద్దకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఊరికి నలుగురు రాజ్యమేలుతూ వారు కనికరించిన వారికే పథకాలు వచ్చాయన్నారు. తొమ్మిదిన్నర బీఆర్ఎస్ పాలనలో అర్హులకు ఒక్కరికి కూడా రేషన్ కార్డు, పెన్షన్ ఇవ్వలేదని, పిల్లలు పుడితే ఉన్న రేషన్ కార్డులో వాటిని నమోదు చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని, వీటన్నింటినీ కడతీర్చే దిశగా ప్రయత్నాలు సాగుతున్నా యన్నారు. కేసీఆర్, కేటీఆర్ హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని, తమ 30 రోజుల పాలనలో 72 గంటల్లోనే రెండు పథకాలు అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి రాలేదని, కొందరికి మినహా దళితులకు దళిత బంధు అందలేదని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు రాలేదని, పాడి రైతుకు నాలుగు వేలు ఇస్తామన్నది ఇవ్వలేదని, రెండేళ్లలో రైలు కూత పెట్టిస్తామని అన్నారని అది అటేపోయిందని, నేత కార్మికులను ఓనర్లు చేస్తామని చేయలేదని, బతుకమ్మ చీరల బిల్లులు ఇవ్వకుండా వందల కోట్లలో బిల్లులు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. వీటిని మరిచి తమపై శాపనార్థాలు పెడుతున్నారని, రేపే ప్రభుత్వం కూలిపోతుందని బొబ్బలు పెడుతు న్నారని విమర్శించారు. ప్రజల సొమ్ముతో 22 ల్యాండ్ క్రూజర్ల వాహనాలు కొని మూడోసారి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చి సీఎం పదవి అనుభవిస్తూ వాటిలో తిరగాలనుకున్న కేటీఆర్ కల చెదిరిందని, కథ మారిందని దీనితో కలత చెంది తింగిరి బింగిరి మాటలతో మతిభ్రమించినట్టుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలంటూ రంకెలేస్తున్నారని, అధికార దుర్వినియోగం చేసి చావు తప్పి కన్ను లొట్టబోయి అధికారం కోల్పోయిన విషయాన్ని జీర్ణించు కోవడం లేదన్నారు. పీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాయకులు సూర దేవరాజు, ఆకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, గోనె ఎల్లప్ప, కాముని వనిత, ఆడేపు చంద్రకళ, కల్లూరి చందన, వంగరి దేవదాస్, నీలి రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు దర్శనానికి పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు .ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

# ఆన్ లైన్ లో మోసం

## - ఫ్లిప్ కార్ట్ లో ఫింగర్ ప్రింట్ స్కానర్ బుక్ చేస్తే పార్శిల్లో రాళ్ళు

**సూర్య కోనరావుపేట**



ఫ్లిప్ కార్ట్ ఆన్లైన్లో ఫింగర్ ప్రింట్ స్కానర్ బుక్ చేయగా రాళ్లు వచ్చిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తిలో గ్రామంలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన కొల్లూరి వికాస్ ఫ్లిప్ కార్ట్ లో ఫింగర్ ప్రింట్ స్కానర్ కోసం జనవరి1న బుక్ చేశాడు. ఈ నెల12న డెలివరీ ఇస్తామని చెప్పిన ఫ్లిప్ కార్ట్ సంస్థ ఈ నెల7 ఆదివారంసాయంత్రం పార్శిల్ ఇంటికి చేరింది. ఐదురోజుల ముందే రావడంతో బాధిత యువకుడు సంతోష పడ్డాడు. డెలివరీ బాయ్ రూ.2718 చెల్లించి పార్శిల్ తీసుకున్నాడు. పార్శిల్ విప్పి చూడగా అందులో రాళ్లు బయటపడ్డాయి. మోసం జరిగిందని వెంటనే బాయ్ కి చెప్పగా రిటర్న్ పంపమని చెప్పాడని యువకుడు వాపోయాడు.

# దశాబ్ద కాలం లో కెసిఆర్ ఉద్యమ లక్ష్యాలను నీరుగార్చారు.

- కేజీ టు పీ జీ కేవలం ప్రకటనలకే పరిమితం.
- ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా..
- ఓ పీ ఎస్ విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. - పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయ, ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని లక్షలాది మంది ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ లక్ష్యాలను కెసిఆర్ నీరుగా ర్చారని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఎస్ టీ యు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భైరం హరి కిరణ్, రాష్ట్ర కార్యదర్శి సీర్నాంచ రవీందర్ తదితరులతో కలిసి క్యాలెండర్ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బోధకులను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తే విద్య అందుతుందనీ, క్రమబద్ధీకరణ పాఠశాలలు మూసి వేసెందుకు ఉపయోగించారని, నిరుపేద వర్గాలకు గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలకు పంపాల్సి వస్తోందని, టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో తెలంగాణ విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం చేశారని విమర్శించారు. కేజీ టు పీజీ ఉచిత విద్య కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని అన్నారు. బోధన సిబ్బంది నియమించి, ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. మెగా డీ ఎస్సీ నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, బోధనలో ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయంగా విద్యా వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. పదోన్నతి నిరంతర ప్రక్రియనీ, ఎం ఈ ఓ లు, డీ ఈ ఓ లు లేక విద్య వ్యవస్థ అదనపు బాధ్యతలతో కొనసాగుతోందని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరం కోసం కృషి చేయడం నా బాధ్యత ఎమ్మెల్సీ అన్నారు. 317 జీ. ఓ. పై శాసన మండలి లో చర్చకు లేవనెత్తినట్లు గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాని ఒక జోన్ గా గుర్తించాలని సూచించానని అన్నారు. ఉద్యోగులకు ఓ పీ ఎస్ విధానం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పదోన్నతి, ఖాళీలు భర్తీ కి పూర్తి బాధ్యత వహిస్తాననీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలకృష్ణ, ఖచ్చు రాజన్న, పాలపు శివరామకృష్ణ , మేకల ప్రవీణ్ , సిరిపురం రాజేష్, వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయికుమార్ , మహేష్ , సురేష్ , శ్రీనివాస్, కృష్ణ, వెంకటేష్, రాజశేఖర్, నరేష్ , మురళి దశరత్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో గెలువలేక అబద్ధాలు ప్రచారం చేయిస్తున్నారు

- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్
- ఇరవై ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో ఒక్క తప్పు చేయలేదు
- తీన్మార్ మల్లన్న ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ అయితే నిజమేందో..అబద్ధమేంటో తెలుసుకోవాలి
- తనపై తప్పుడు ప్రచారాన్ని ఖండించిన మాజీ ఎంపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిజం గడపదాటక ముందే అబద్ధం ఊరంతా తిరిగి వస్తుంది అనే మాట వాస్తవమవుతుందని...ప్రజాక్షేత్రంలో గెలువలేక అబద్దాలు ప్రచారం చేయిస్తున్నారని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జెన్ కో లో సీఎండీ ప్రభాకర్ రావు %ఎ% బోయినపల్లి సరితరావు అనే యువతికి %గూజు% ఉద్యోగం ఇచ్చారని.. నెలకు 1.50లక్షల జీతభత్యాలు ఇస్తున్నారని... ఆ యువతి మాజీ ఎంపీ వినోద్ కుమార్ బంధువు అని మాట్లాడటంతో పాటు తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ లో ప్రసారం చేశారని పేర్కొన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు బీజేపీ, కాంగ్రెస్ సోషల్ మీడియా వాళ్ళు దుష్ప్రచారం చేశారు.దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నా మిత్రులు, బంధువులు ఫోన్లు చేశారు..వినోద్ మీకు అన్న లేరు అసలు అన్నబిడ్డ ఎక్కడ నుంచి వచ్చారు అని అడుగుతున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులను ఒకే విషయం సూటిగా అడుగుతున్న... ఇన్వెస్టిగేషన్ జర్నలిస్టు అంటే ఇన్వెస్టిగేషన్ లో ఏదైనా తప్పిదం జరిగితే సరిచేసుకోవాలి.తీన్మార్ మల్లన్న నా వివరణ తీసుకోకుండా క్యూ న్యూస్ లో వార్త ప్రసారం చేశారు అని అన్నారు.అసలు ఆ ఉద్యోగం ఎవరికి వచ్చింది.. ఎవరు ఇచ్చారనే విషయం నాకు తెలియదు అని అన్నారు.నీరవ్ మోడీ బ్యాంకు లను ముంచి బయట దేశాల్లో ఉంటున్నారు... నీరవ్ మోడీ మరి నరేంద్రమోదీకి బంధువు అవుతాడా....దీనిపై బండి సంజయ్...బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి అని అన్నారు. రాజకీయ ప్రత్యర్థులు ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి..బండి సంజయ్,అతడి అనుచరులు ఇలాంటి దిక్కుమాలిన వ్యవహారం చేయడం సరికాదు.ఇలాంటి చిల్లర వ్యవహారం చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. తీన్మార్ మల్లన్న దీనిపై సమాధానం చెప్పాలి అని అన్నారు.2004లో మొదటి సారిగా ఎంపీగా గెలిచాను..ఇప్పటికి 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను..ఇప్పటి వరకు ఒక్క తప్పు చేశానని ఎవరినైనా అడగండి చెపుతారు.ఇప్పటి వరకు చట్టవ్యతిరేక పనులు చేయలేదు. నర్సులు, జూనియర్ ఇంజనీర్ల రిక్రూట్ మెంట్ కోసం నేను వారి తరపున సుప్రీం కోర్టు వరకు వెళ్లడం జరిగింది.నేను న్యాయం కోసం కొట్లాడే వ్యక్తిని అన్యాయం జరిగే పని ఏనాడు చేయలేను



అని అన్నారు.ఇంటి పేరును బట్టి ఇలాంటి దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదు.ఇప్పటికైనా సోషల్ మీడియా మిత్రులు నిజం తెలుసుకుని దుష్ప్రచారం చేయకండి అని అన్నారు.ప్రచారం చేసే వార్తలో ఎంత వరకు నిజం ఉంది.. ఎంత వరకు అబద్ధం ఉంది అనేది తేల్చుకున్న తర్వాత వార్తలు ప్రసారం చేయాలి.ఇలాంటి తప్పుడు రాతలు రాస్తే బాగుండదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, మేయర్ సునీల్ రావు, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎల్ సీనియర్ నాయకులు జమీల్, చీటి రాజేందర్ రావు, జక్కుల నాగరాజు, ప్రభావతి, మధుసూదన్ రెడ్డి, హరిప్రసాద్, సంపత్ గౌడ్, సాజిద్, శోభ, రేణుక, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్, టిఎస్ ఎండి, రెవెన్యూ అధికారుల ప్రోత్బలంతోనే జిల్లాలో ఇసుక అక్రమ రవాణా

**- వే బ్రిడ్జి, వే బిల్లులు లేకుండానే లారీల్లో ఇసుక హైదరాబాద్ కు తరలింపు - ముత్తారం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు**

**సూర్య, ముత్తారం**

జిల్లా మైనింగ్, టిఎస్ ఎండి, రెవెన్యూ అధికారుల ప్రోద్భలంతోనే పెద్దపల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఏదేచ్ఛగా జరుగుతుందని ముత్తారం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు అన్నారు. ముత్తారంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం, మంథని, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లో మానేరు నది ప్రవహిస్తుందని, ఈ మానేరు నదిపై కన్నేసిన ఇసుక మాఫియా వ్యక్తులు కొంతమంది గత ప్రభుత్వంలో రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో, లారీలతో హైదరాబాద్ కు తరలిస్తున్నారని, అక్రమ ఇసుకను రవాణా అరికట్టే మైనింగ్, టిఎస్ఎండి, రెవెన్యూ అధికారులు తనిఖీ చేయకుండా నిద్రమత్తులో ఉండిపోతున్నారని, దీంతో మానేరు పరివాహ ప్రాంతా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని జగన్ మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు, గతంలో మానేరు ఇసుకను ఒక ట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తే అధికారులు పట్టుకొని ఫైన్ వేసి రెండోసారి దొరుకుతే ట్రాక్టర్ ను సీజ్ చేసేవారని, కానీ ఇప్పుడు ఎన్ని సార్లు ఇసుక ట్రాక్టర్లు దొరికిన దర్జాగా రూ. 5000 ఫైన్ మాత్రమే కట్టుకొని మళ్లీ దందా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని, అధికారుల పర్మిషన్ లేకుండా ఇసుక ఎలా పోతుందని ప్రశ్నించారు, మానేరు పరివాహ ప్రాంతం కింద వేల ఎకరాల్లో రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారని గత కొన్ని సంవత్సరాల నుంచి రైతులు ఆ భూమి మీదనే జీవనం కొనసాగిస్తున్నారని, మానేరులో ఇసుక తీయడం వల్ల భూగర్భ జలాలు ఇనికిపోయి వేసవికాలంలో నీటి కొరత ఏర్పాడి, పంటలు పండకా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. వే బిల్లులు వే బ్రిడ్జి లేకుండానే ఇసుక క్వారీ నుంచి లారీలు అక్రమంగా హైదరాబాద్ కు తరలిస్తున్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీలలో ఇసుక క్వారీల వద్ద వే బిల్లులు తీసుకోకుండానే వే బ్రిడ్జి కాంట వేయకుండానే లారీలు అక్రమంగా హైదరాబాద్ కు తరలిపోతున్నాయని జగన్మోహన్ రావు తెలిపారు. క్వారీల వద్ద అధికారులు వే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వే బ్రిడ్జి ఏర్పాటు చేయకుండానే గత రెండు



సంవత్సరాలుగా అక్రమంగా కాంట్రాక్టర్లు వందల లారీలను తరలించుకపోతున్నారని దీంతో ప్రకృతి సంపాదన కొల్లగొడుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతికి అలవాటు పడిన అధికారులు ఇప్పుడు కూడా అదే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా అధికారులు యంత్రాంగం అప్రమత్తమై అక్రమ ఇసుక దారులను అడ్డుకట్ట వేయకుంటే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి రైతుల పక్షాన తీసుకెళ్లి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ముత్తారం-మంథని ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో సదర్ కాంట్రాక్టర్ ఆ రోడ్డుపై ఎర్రమట్టి పోసి చేతులు దులుపుకున్నాడని, ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న మండల ప్రజలు ఎర్రమట్టిలా తయారవుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఆయన కోరారు.

# రామగిరి మండలం లో 14,485 దరఖాస్తులు

**- వేగవంతంగా ఆన్లైన్ పనులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో ప్రజాపాలన కార్యక్రమంలో మొత్తం 14485 దరఖాస్తులు రావడం జరిగిందని ఎంపీడీఓ ఇనుముల రమేష్, తహసీల్దార్ బొర్కార్ రాంచందర్ రావు, ఎంపీఓ కాటం భాస్కర్, ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు. ఆదివారంపేట గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 494, ఇతర దరఖాస్తులు 129, బేగంపేట్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 1258, ఇతర దరఖాస్తులు 302, బుధవారంపేట గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 464, ఇతర దరఖాస్తులు 125, చందనాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 387, ఇతర దరఖాస్తులు 48, జల్లారం గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 525, ఇతర దరఖాస్తులు 105, కలవచర్ల గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 1728, ఇతర దరఖాస్తులు 488, లద్నాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 683, ఇతర దరఖాస్తులు 224, లొంకకేసారం గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 181, ఇతర దరఖాస్తులు 48, ముస్త్యాల గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 465, ఇతర దరఖాస్తులు 57, నాగేపల్లి గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 727, ఇతర దరఖాస్తులు 183, నవాబుపేట్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 312, ఇతర దరఖాస్తులు 78, పన్నూర్ గ్రామంలో




అభయహస్తం దరఖాస్తులు 776, ఇతర దరఖాస్తులు 287, పెద్దంపేట్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 548, ఇతర దరఖాస్తులు 120, రాజాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 398, ఇతర దరఖాస్తులు 123, రత్నాపూర్ గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 954, ఇతర దరఖాస్తులు 143, సుందిళ్ల గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 1262, ఇతర దరఖాస్తులు 65, వెంకట్రావుపల్లి గ్రామంలో అభయహస్తం దరఖాస్తులు 626, ఇతర దరఖాస్తులు 172 తో మొత్తం 14485 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎవరైనా ఆధార్ కార్డు లేక ఉన్నవారు ఉంటే ఈ నెల 17వ తేదీ రోజున రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.

# ప్రజా పాలనను చూసి ఓర్వలేకపోతున్న బీఆర్ఎస్

**- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాల ప్రజలు పార్టీల కతీతంగా పోరాడారన్నారు. ఉద్యమకారుల ఆత్మ బలిదానాలకు చలించి 60 సంవత్సరాల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ తల్లి సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చిందన్నారు. దీనిని ఆసరాగా చేసుకొని తాను తన కుటుంబం మాత్రమే తెలంగాణ కోసం పోరాడినట్లు కేటీఆర్, కేసీఆర్, హరీష్ రావు ప్రగల్భాలు పలుకుతున్నా రన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు ఇప్పించలేని మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రజా పాలన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మోసపూరిత హామీలతో తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నిట్ట నిలువునా ముంచిందన్నారు దళితుడిని ముఖ్యమంత్రిని



చేస్తా అని చెప్పి మోసం చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. ఆచారణకు సాధ్యం కానీ మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఇస్తా అని ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎప్పుడు ఇస్తారో తెలియక ఎవరికి దరఖాస్తు చేసుకోవాలో తెలియక అయోమయంలో పడి, విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ నాయకులకు సరైన జవాబు ఇచ్చారన్నారు.

## ఇంటింటికి రాముల వారి అక్షింతల పంపిణీ.

**సూర్య, ఓదెల**

శ్రీ రామజన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీలో శ్రీ శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అయోధ్య రాముని కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రతి గ్రామానికి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా ఓదెల మండల కేంద్రంలో ఆదివారం రోజు రామ భక్తులు పల్లకిలో రాముని అక్షంతలు మోస్తూ వెళ్లి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉపసర్పంచ్ కుమార్ ,రాకేష్ పటేల్, రాజేంద్రప్రసాద్ ,చందు, సత్యనారాయణ, మధు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన కనకం వెంకటస్వామి ని చల్లూరు గ్రామానికి చెందిన నల్లవెల్లి తిరుపతి కులం పేరుతో దూషించగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కనకం వెంకటస్వామి తన భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టుతుండగా తిరుపతి పనులు ఆపాలని కులం పేరుతో దూషించారు. కాగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పల్లెలన్నీ రామనామంతో మారుమోగాలి

**- మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**

**సూర్య, తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

రామనామం తో పల్లెలన్నీ మారుమోగాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు ఆరెపల్లి మోహన్ భక్తులకు పిలుపునిచ్చారు.అయోధ్య నుండి వచ్చినటువంటి అక్షింతలను గడప-గడప కు వితరణ చేసే సందర్భంగా ఆదివారం తిమ్మాపూర్ లో నిర్వహించిన కార్యక్రమంలో మోహన్ పాల్గొన్నారు. గ్రామంలోని భక్తులందరూ రామాలయం కు చేరుకొని ఇంటింటికి అందేలా అక్షింతలను ప్యాకింగ్ చేసారు.అనంతరం కార్యక్రమ నిర్వాహకులు,భక్తులతో కలిసి మోహన్ మాట్లాడారు.అయోధ్య లో నిర్మించే రామమందిర్ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచేశారు. హిందువుల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుండ్ర నీల రాజయ్య, ఎంపీటీసి మమత, ఉప సర్పంచ్ కేతిరెడ్డి తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి,మహిళా సంఘాల వివోలు, వివిధ కుల సంఘాల భాధ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ముదిరాజ్ మహాసభ ఇంచార్జిగా నిమ్మల అంజయ్య

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ మిమ్ములను జాతిరత్న గౌరవ శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశానుసారము కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ముదిరాజ్ మహాసభ ఇంచార్జిగా కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామానికి చెందిన నిమ్మల అంజయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలను సమీకరిస్తూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నియమ నిబంధనలకు లోబడి ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభకు విధేయులై బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ జాతి సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి సాధ్యమైనంత కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఆన్ లైన్ లో ప్రజా పాలన దరఖాస్తులు నమోదు

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలంలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తు సమాచారాన్ని అత్యంత జాగ్రత్తగా ఆదివారం ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేస్తున్నట్లు ఎంపీడీవో నల్ల రాజేంద్రరెడ్డి తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దరఖాస్తులోని అన్ని అంశాలను నమోదు చేస్తున్నామని ఈనెల 17 వరకు పూర్తిస్థాయిలో నమోదు. తాసిల్దార్ పుష్పలత ,ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్ దరఖాస్తు నమోదు. ఈ కార్యక్రమంలో ఆనంద్ ,మల్లేశం, నరేందర్, అనిల్ ,శ్రీకాంత్, సుజాత, రజిత, మమత ,భాగ్యలక్ష్మి, షబానా ,స్వప్న ,లక్ష్మి ,అశోక్, తిరుపతి ,గౌతమ్ ఉన్నారు.

## దీవించిన అవ్వకు 'ఆది' కానుక

**సూర్య, వేములవాడ**

ఎన్నికల ప్రచార సమయం లో ఆది శ్రీనివాస్ కు తన పెన్షన్ డబ్బులు ఇచ్చి దీవించిన అవ్వకు ఆయన గెలిచి కానుక అందించి ఆశీర్వచనం తీసుకున్న ఘటన ఆదివారం చోటు చేసుకుంది. రుద్రవరం గ్రామానికి చెందిన బొమ్మ ముత్తవ్వ అనే వృద్ధురాలు ఆది శ్రీనివాస్ కు పెన్షన్ డబ్బులు ఎన్నికల ఖర్చుల నిమిత్తం ఇవ్వగా... ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం మొదటిసారిగా ఆదివారం రుద్రవరం లో పర్యటించారు. బొమ్మ ముత్తవ్వ ఇంటికి వెళ్ళి అవ్వకు పట్టు చీర బహూకరించారు. అవ్వ దగ్గర ఆశీర్వాదం తీసుకున్నారు. ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.